పర్ణశాల రామయ్యకు పునర్వసు కల్యాణం

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పర్ణశాల, జూన్ 9: పర్ణశాల ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా ఆదివారం ఆలయంలో అర్చకులు పునర్వసు కల్యాణం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, బాలభోగ నివేదన, మూల మూర్తులకు పంచామృతాలతో అభిషేకం జరిపారు. 10.30 గంటలకు మాస కల్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవంలో భాగంగా స్వామివారి క్రతువు, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, యువత్ర ధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, స్వామివారి, అమ్మవారి ప్రవరలు, మహా సంకల్పం, మంగలాష్టకాలు, మధుపర్కములు, చూర్ణిక, జిలకర బెల్లం సమర్పణ, మాంగళ్య పూజ, మాంగల్య ధారణ, ఆశీర్వచనం, మంత్ర పుష్పం, మంగళహారతి స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి అనీల్‌కుమార్, ఆలయ అర్చకులు శేషంకిరణ్ కుమార్ చార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయండి

సమావేశంలో పాల్గొన్న ఉద్యమకారులు

పాల్వంచ, జూన్ 9 : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. టీయూఎఫ్ జిల్లా కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఎండీ మంజూర్ ఆలీ ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, పింఛన్ వెంటనే అమలు పర్చాలని, ఉద్యమకారులకు ఉచిత వైద్యం, బస్ పాస్‌లు, గుర్తింపుకార్డులు ఇవ్వాలని, అసలైన ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేయాలని, ఉద్యమకారుల కోసం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీపాద సత్యనారాయణ, బరగడి దేవదానం, నిమ్మల రాంబాబు, బొల్లం భాస్కర్, బుడగం నాగేశ్వరరావు, పప్పు సుబ్బారావు, ఇజ్జగాని రవిగౌడ్, కట్టా ఐలయ్య, గొడ్ల మోహన్‌రావు, గూడెల్లి యాకయ్య, కలకోటి ఐలయ్య, మైల మురళి, గడ్డం సీతారాములు, కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదివాసీలు పోరాటాలకు ముందుకురావాలి
ట్రైబల్ నిపుణుడు వాసవి కీరో

కొత్తగూడెం అర్బన్, జూన్ 9 : ఆదివాసులు గౌరవప్రదమైన జీవితం కోసం పోరాడాలని ట్రైబల్ నిపుణుడు డాక్టర్ వాసవి కీరో అన్నారు. ఆదివారం చుంచుపల్లి మండల కేంద్రంలో జరిగిన ఆలిండియా ట్రైబల్ ఫోరం రాష్ట్రస్థాయి సదస్సులో జాతీయ నాయకుడు సుర్దపాక నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా డాక్టర్ వాసవి కీరో, ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య ప్రసంగించారు. ట్రైబల్స్ వారి హక్కుల కోసం పోరాటాలకు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో ముక్తి సత్యం, సుర్ణపాక నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, మోకాళ్ల మురళీకృష్ణ, చింత రజిత, సక్రు పాల్గొన్నారు.

కేవోసీ బొగ్గు రవాణాకు తొలగిన అడ్డంకులు

ఎమ్మెల్యే కోరంతో జీఎం జాన్ ఆనంద్

టేకులపల్లి, జూన్ 9 : ఎమ్మెల్యే కోరం కనకయ్య, జీఎం జాన్ ఆనంద్ సమక్షంలో కేవోసీ బొగ్గు రవాణాలో నెలకొన్న సమస్యలపై జరిగిన చర్చల్లో బొగ్గు రవాణాకు అడ్డంకులు తొలగాయి. ఈ సమావేశంలో ఇరువర్గాల మధ్య సమస్యలను పరిష్కరించుకొని త్వరలో బొగ్గు రవాణా సాగిస్తామని శ్రీదేవి కోల్ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్య సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం, స్థానిక లారీ ఓనర్స్ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఐఎన్‌టీయూసీ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నిరుపేద యువతి వివాహానికి సామగ్రి అందజేత

రామవరం, జూన్ 9 : నిరుపేద యువతి వివాహానికి రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీంఖురేషి చేయూతనందించారు. కొత్తగూడెం పాత డిపో ఏరియా మసీదులో కొత్తగూడెం న్యూ గొల్లగూడెం బస్తీకి చెందిన మహ్మద్ రఫాత్ కుమార్తె మహ్మద్ ముబీనా వివాహం శతనిగూడెం కాంపెల్లి మండలం ఖమ్మంకు చెందిన పాషా కుమారుడు అఫ్రిద్‌పాషాతో జరిగింది. పాత డిపో మసీదులో వక్ఫ్‌బోర్డు ఖాజి ద్వారా వివాహం జరిపించి వధూవరులకు పెళ్లి కానుకగా అవసరమైన ఫర్నిచర్, కిచెన్ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో రైల్వే మసీద్ జనరల్ సెక్రటరీ మహ్మద్ అమీర్ క్వాద్రి, జాఫర్ ఖురేషి, మైనుద్దీన్, ఆంధ్రాబ్యాంకు జానీ, ఆప్సర్, బాబుజాని, సీనియర్ అడ్వకేట్‌రజాక్, జుబేద్ ఆలం, రహీం ఖురేషి, మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీవైఎల్ నూతన కమిటీ ఎన్నిక

గుండాల, జూన్ 9: గుండాలలో ఆదివారం సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) కార్యాలయంలో జరిగిన పీవైఎల్ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతురెడ్డిగూడెం గ్రామానికి చెందిన పూకె శ్రావణ్, నడిమిగూడెం గ్రామానికి చెందిన పూనెం మంగయ్యను కార్యదర్శగా ఎన్నుకున్నారు. వీరితో పాటుగా 15 మందితో కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శిలు మాట్లాడుతూ.. పీవైఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులు జూలై రెండోవ వారంలో ఖమ్మం జిల్లాలోని మధిర పట్టణంలో నిర్వహించనున్నామని, యువత అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. సమావేశంలో కల్తి సుదర్శన్, కుంజ నరేశ్, దారావత్ మోహన్, గట్టి సురేశ్, పూనెం కృష్ణ, వజ్జ ధర్మరాజు, ఈసం ప్రభాకర్, పాపారావు, రమేశ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి సన్నిధిలో భక్తుల సందడి

పాల్వంచ రూరల్, జూన్ 9 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తులతో సందడి వాతావరణం ఏర్పడింది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో..
ప్రైవేట్ కళాశాలల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 9: జాతీయస్థాయిలో నిర్వహించిన ప్రతిస్పాత్మక ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేరకు ఆ వివరాలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు వెల్లడించాయి.

న్యూవిజన్ విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

న్యూవిజన్ సత్తా..

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఖమ్మంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు కే.వర్షిత్ 644వ ర్యాంక్, మహాశ్వి-760వ ర్యాంక్‌తో సత్తా చాటినట్లు చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ తెలిపారు. కేటగిరీ విభాగంలో ప్రభంజన్‌జాదవ్ 12వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. నితిష్‌కుమార్-79, మురళీకృష్ణ-97, రిషిత్‌పవార్-102, శ్రీరామ్-210, భావన-294, జీతాహర్షిణి-297, లోకేష్-341, రేవంత్-382, దివ్యశ్రీ-386, పుష్పక్‌శివసాయి-429, నమిత-519 ర్యాంక్‌లు సాధించారు. ఐఐటీలో 44, ఎన్‌ఐటీలో 43, బిట్‌శాట్‌లో 20, ఎంబీబీఎస్‌లో 41 మంది విద్యార్థులు సీట్లు సాధించినటుల వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తిక్, డైరెక్టర్ గోపీచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య

శ్రీచైతన్య ప్రతిభ..

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఖమ్మంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య తెలిపారు. తమ విద్యార్థుల్లో డీ శైలజ-2వ ర్యాంక్, రాంచరణ్-31, వెంకటమణిరామ్-45, సందీప్-74, అభిలాష్-101, సాత్విక్-115, శివసాయి-119, సాయిదినేష్‌రెడ్డి-138, రాంచరణ్‌తేజ-167, శ్రీనివాస్-179, సిద్దు-241, తుషార్-249, రాఘవ-267, సంజయ్-310, శ్రీసాత్విక్-320, సునీల్‌కుమార్-366, అనీల్-409వ ర్యాంక్‌లు సాధించినట్లు వివరించారు. మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే తులనాత్మక విద్యాప్రణాళికతోపాటు రాష్ట్రంలోని బెస్ట్ లెక్చరర్లతో విద్యాబోధనను అందించడం వల్ల అత్యుత్తమ ర్యాంకులు సాధించామని వివరించారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాధుర్, డీన్ వర్మ, ఏజీఎంలు బ్రహ్మం, ప్రకాష్, గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

హార్వెస్ట్ అద్భుతం..

హార్వెస్ట్ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రవిమారుత్

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఖమ్మంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. ఆలిండియా స్థాయిలో జశ్వంత్-94వ ర్యాంక్, గోపిచంద్-161, మనోహర్‌చౌహాన్-337, సంతోష్-433, తపస్వి-873, శరన్‌మేఘ-878, హైందవీరాథోడ్-888వ ర్యాంక్‌లతో రాణించినట్లు వివరించారు. ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చిన హార్వెస్ట్ విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపాల్ రామ సహాయం పార్వతిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

రెజొనెన్స్ విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్

రెజొనెన్స్ అత్యుత్తమ ర్యాంక్‌లు..

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఖమ్మంలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చారని డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. దినేష్-288, జీవన్‌కుమార్-364, ప్రవీణ్-729, లోకేష్-942, కేశవకుమార్-1186వ ర్యాంక్‌లు సాధించినట్లు వివరించారు. ఇంటర్‌తోపాటు ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు సతీష్, భాస్కర్‌రెడ్డి అభినందించారు.

కృష్ణవేణి విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

కృష్ణవేణి విజయఢంకా..

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఖమ్మంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయడంకా మోగించారని విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. నితిన్-714, సాయికిరణ్-885, రోహిత్‌కుమార్-961, చరణ్-1029, మోహిత్‌నాయక్-1279, అఖిల్-1338, ప్రియదర్శిని-2574, కార్తీక్-2630, ఆనంద్‌కుమార్-2782వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, ఇన్‌చార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్ తదితరులు అభినందించారు.

బిర్సా ముండా జీవితం నేటి యువతకు ఆదర్శం

మాట్లాడుతున్న ఆదివాసీ సమితి నాయకుడు కృష్ణ

భద్రాచలం, జూన్ 9: నేటి యువతకు బిర్సా ముండా జీవితం ఆదర్శమని ఆదివాసీ సమితి నాయకులు పూనెం కృష్ణ, పూనెం వీరభద్రం, కుంజా ధర్మారావు అన్నారు. ఆదివారం పాత మార్కెట్‌లో నిర్వహించిన బిర్సా ముండా 124 వర్ధంతికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత బిర్సా ముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే ఆదివాసీ ముండా జాతిని చైతన్య పరిచి ఝార్ఖండ్, బీహార్ ప్రాంతాల్లో బ్రిటిష్ వారిపై స్వాతంత్ర్య పోరాటం చేశాడన్నారు. ముండా 22 ఏళ్లకే మరణించాడన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచాడని, అతని గౌరవార్థం భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అతని చిత్రపటాన్ని ఉంచారన్నారు. కార్యక్రమంలో న్యాయవాది పాయం రవివర్మ, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఉపాధ్యక్షురాలు కొంద్రు సుధారాణి, కొంద్రు వీరాస్వామి, గిరిజన మోర్చా నాయకుడు పాయం వెంకయ్య, సంఘం సభ్యులు చిచ్చడి సత్యనారాయణ మూర్తి, ఇర్సా శ్రీనివాస్, ఆదిలాబాద్ తుడుం దెబ్బ, ఆదివాసీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు కంటి పరీక్ష శిబిరం

భద్రాచలం, జూన్ 9: పట్టణంలోని పాత ఎల్ఐసీ కార్యాలయం రోడ్డులో ఉన్న ఆల్ పెన్షనర్స్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆల్ పెన్షనర్స్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్‌కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు. కంటి శిబిరానికి వచ్చేటప్పుడు తమ వెంట హెల్త్‌కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి, ఆరోగ్య శ్రీ కార్డు ఉన్న వారికి కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సరోజని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

భద్రాచలం, జూన్ 9: పట్టణంలోని చేతన మీ సేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ తన కుమారుడి జెస్సి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకను నిర్వహించారు. అనంతరం అంతర్జాతీయ ఫోటో గ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ చేతుల మీదుగా వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌నాయక్, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కొప్పుల మురళి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు దరావత్ భాస్కర్, శ్రీరామ్‌రెడ్డి, అభిరామ్‌రెడ్డి, చేతన, భూక్యా నాగరాజు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు పంపిణీ

భద్రాచలం, జూన్ 9: శ్రీరామాయణ పారాయణ సేవా సమితి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో 31వ నెల వితరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులను స్థానిక సత్యసాయి సేవా సమితి భవనంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయలూరి సుబ్రహ్మణ్యం, ఆర్‌కే రామారావు, కోవూరు సంతోశ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు అందించడం దైవ కార్యక్రమం

మెడికల్ క్యాంపులో సూచనలు చేస్తున్న వైద్యాధికారులు

దుమ్ముగూడెం, జూన్ 9: ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం దైవ కార్యక్రమంగా అనిపించిందని, తమకు ఎంతో సంతోషంగా ఉందని వైద్యులు పవన్‌రెడ్డి, గీతా పావని అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీనగరం స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న కిడ్స్ స్కూల్‌లో భద్రాచలం సూర్యా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పట్టణ ప్రముఖులు లయన్ గాదె మాధవరెడ్డిలు ప్రారంభించారు. శిబిరంలో 215 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జయచంద్రారెడ్డి, వెంకటరమణారెడ్డి, అన్నె సత్యాలు, లంక అబ్బులు, కనుబుద్ది దేవా, గుడ్ల రాంబాబు, కణితి రాముడు, తెల్లం హరికృష్ణ, ప్రసాద్, ఖాదర్ బాబా, జక్కం ప్రసాద్, సుమేర్, మోత్కూరి శ్రీకాంత్, దామెర్ల శ్రీను, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా మోడల్ పరీక్ష

ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న లాయర్స్ యూనియన్ బాధ్యులు

కొత్తగూడెం టౌన్, జూన్ 9 : దేశంలోని న్యాయ వ్యవస్థ మరింత ఉన్నతంగా ఎదగడం కోసం ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) కృషి చేస్తున్నదని జిల్లా కార్యదర్శి రమేశ్‌కుమార్ మక్కడ్ అన్నారు. ఈ నెల 23వ తేదీన తెలంగాణ హైకోర్టు తలపెట్టిన జూనియర్ సివిల్ జడ్జి నియామకాల కోసం నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్టులో ఉత్తీర్ణత సాధించడం కోసం కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్‌లో ఐలూ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా రమేశ్‌కుమార్ మక్కడ్, కిలారు పురుషోత్తంరావు మాట్లాడుతూ మంచి నాణ్యమైన న్యాయమూర్తులు సమాజానికి చాలా అవసరమన్నారు. న్యాయవాదులకు ప్రతి నెలా వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య, లౌకికవాదం, సామ్యవాదం, న్యాయం లక్ష్యాలుగా ఐలూ పనిచేస్తుందని, వాటి సాధనలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్ర బాధ్యులు కిషన్‌రావు మాట్లాడతూ ఐలూ కార్యక్రమాల్లో న్యాయవాదులందరూ పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోడల్ టెస్టులో కొత్తగూడెంలో ప్రథమ స్థానంలో నిలిచిన కాటూరి బిందును వక్తలు అభినందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవికుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, ఐలూ బాధ్యులు పుల్లయ్య, తెల్లబోయిన రమేశ్, పసుపులేటి శ్రీనివాస్, బార్ మాజీ అధ్యక్షుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

జూలూరుపాడు, జూన్ 9 : పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి పనికి సమానవేతనం అందజేయాలని బహుజన సమాజ్‌వాది పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నర్సింహారావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులు వ్యాధుల బారినపడకుండా ఫస్ట్‌ఎయిడ్ కిట్‌లను అందజేయాలని, చేతులకి గ్లౌజ్‌లు, కాళ్లకు షూస్, మాస్క్‌లు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెయింటర్లకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి

చంద్రుగొండ, జూన్ 9 : గ్రామీణ పెయింటర్లకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇవ్వాలని మండల పెయింటర్స్ నూతన అధ్యక్షుడు రసపుత్ర వందనం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పెయింటర్ల యూనియన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా రసపుత్ర వందనం, ఉపాధక్షునిగా మాగంటి శ్రావణ్, కార్యదర్శిగా సిరికొండ వీరభద్రంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వందనం మాట్లాడుతూ.... పేదరికంలో ఉన్న పెయింటర్లకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు.

ముగిసిన సమ్మర్ కోచింగ్ క్యాంపు

సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

చుంచుపల్లి, జూన్ 9 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెలరోజులుగా జరుగుతున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు ఆదివారం ముగిసింది. మండలంలోని గౌతంపూర్ జయశంకర్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ క్యాంపు ముగింపు వేడుకలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి వీర స్వామి, ఎస్‌కే హుమాయున్, సుధాకర్‌లు పాల్గొన్నారు. శిక్షణ పొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం

గురువులతో పూర్వ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 9 : నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1989-1992లో డిగ్రీ బీఏ, ఈపీపీ, హెచ్‌ఈపీ కోర్సులు చదివిన విద్యార్థులు ఖమ్మంలోని డీఆర్‌పీసీ భవనంలో ఆటపాటలతో సంబురంగా గడిపారు. హైదరాబాద్, బెంగుళూరు, ముంబాయి ప్రదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఎస్.వెంకన్న, బల్లేపల్లి మోహన్, భద్రాద్రి జడ్పీ సీఈవో చంద్రశేఖర్, ఏసీపీ రామానుజం తదితరులు పాల్గొన్నారు.

వెంటియాతండాలో మౌలిక సదుపాయాలు కరువు

చంద్రుగొండ, జూన్ 9 : వెంకటియాతండా పంచాయతీలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొద్ది నెలలుగా వీధిలైట్లు లేక రాత్రివేళల్లో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పంచాయతీ పరిధిలోని సామ్యతండా, కర్సలబోడు, వంకనంబర్ గ్రామాల్లో వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సరఫరా లేని వీధుల్లో స్థంభాల కోసం ఎంతో కాలంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడే కరువయ్యాయరని వాపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పాములు, తేళ్లు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

హరినాథ్‌రెడ్డికి నివాళి

పాల్వంచ, జూన్ 9 : రాష్ట్ర ఒలంపిక్ అధ్యక్షుడు, రాష్ట్ర వాలీబాల్ సెక్రటరీ హరినాథ్‌రెడ్డికి జిల్లా లాన్‌టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆదివారం జరిగిన సంతాప సభలో అసోసియేషన్ బాధ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర వాలీబాల్ టీమ్, రాష్ట్ర లాన్ టెన్నిస్ క్రీడాకారులను రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా విజయం సాధించేందుకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. లాన్‌టెన్నిస్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జకరియా, తాళ్లూరి లక్ష్మయ్య, ఎండీ ఆరిఫ్, అన్నం వెంకటేశ్వర్లు, సోందు, భాస్కర్, కబీర్, క్రీడాకారులు ఉన్నారు.

పలు కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి,